# ఇండియన్ పాలిటీ

## న్యాయసమీక్ష

**1.** భారత రాజ్యాంగంలోని న్యాయసమీక్ష అంశాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి తీసుకున్నారు?

1) బ్రిటిష్ 2) అమెరికా 3) స్విడన్ రాజ్యాంగం 4) కెనడా

**2.** సుప్రీంకోర్టు ఏ కేసులో రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ప్రకటించింది?

1) గోలక్‌నాథ్ Vs పంజాబ్ రాష్ట్రం
2) కేశవానంద భారతి Vs కేరళ రాష్ట్రం
3) శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా
4) ఏదీకాదు

**3.** భారతదేశంలో న్యాయసమీక్షాధికారాలు ఎవరికి ఉన్నాయి?

1) సుప్రీంకోర్టుకు మాత్రమే 2) అన్ని కోర్టులకూ
3) సుప్రీంకోర్టు, హైకోర్టులు 4) రాష్ట్రపతి

**4.** గోలక్‌నాథ్ వివాదం దేనికి సంబంధించింది?

1) ప్రాథమిక హక్కులు 2) ప్రాథమిక విధులు
3) రాష్ట్రపతి అధికారాలు 4) అత్యవసర పరిస్థితులు

**5.** రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ న్యాయసమీక్షకు అవకాశం కల్పిస్తుంది?

1) 12 వ ఆర్టికల్ 2) 13 వ ఆర్టికల్ 3) 14 వ ఆర్టికల్ 4) 15 వ ఆర్టికల్

**6.** సుప్రీంకోర్టు న్యాయసమీక్షాధికారానికి నిదర్శనం?

1) అమెరికా కంటే తక్కువగా ఉంటుంది.
2) అమెరికా రాజ్యాంగంలో ఉన్నట్టే ఉంది.
3) అమెరికా రాజ్యాంగం కంటే విస్తృతమైంది.
4) ఏదీకాదు

**7.** రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని పార్లమెంటు మార్చకూడదని సుప్రీంకోర్టు ఏ కేసులో తెలిపింది?

1) శంకరీ ప్రసాద్ Vs భారత యూనియన్ - 1952
2) గోలక్‌నాథ్ Vs పంజాబ్ రాష్ట్రం - 1967
3) కేశవానంద భారతి Vs కేరళ రాష్ట్రం - 1973
4) మినర్వామిల్స్ Vs భారత యూనియన్ - 1980

**8.** ఏ కేసులో సుప్రీంకోర్టు 'ఇప్పటి నుంచి చెల్లదనే' సిద్ధాంతాన్ని అవలంబించింది?

1) చంపకం దొరైరాజన్ Vs మద్రాసు రాష్ట్రం
2) గోలక్‌నాథ్ Vs పంజాబ్ రాష్ట్రం
3) కేశవానంద భారతి Vs కేరళ రాష్ట్రం
4) కేహార్‌సింగ్ Vs భారత యూనియన్

**9.** ఏ కేసులో అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మార్షల్ న్యాయసమీక్షాధికారాలను గుర్తించారు?

1) మెక్ కుల్లోచ్ Vs మేరీలాండ్
2) మార్బరీ Vs మాడిసన్
3) గిబ్బన్ Vs డెగ్‌డ్యూ
4) స్కాట్ Vs స్టాన్‌ఫోర్డ్

**10.** జతపరచండి.

| **జాబితా - I** | **జాబితా - II** |
|---|---|
| ఎ) కేశవానంద భారతి కేసు | 1) పార్లమెంటరీ సార్వభౌమాధికార సిద్ధాంతం |
| బి) గోలక్‌నాథ్ కేసు | 2) భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణ సిద్ధాంతం |
| సి) బ్యాంకుల జాతీయీకరణ | 3) ప్రాథమిక హక్కులను సవరించకూడదు |
| డి) 25వ రాజ్యాంగ సవరణ | 4) మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించడం |

1) ఎ-2 బి-3 సి-4 డి-1
2) ఎ-3 బి-2 సి-1 డి-4
3) ఎ-3 బి-2 సి-4 డి-1
4) ఎ-2 బి-3 సి-1 డి-4

**11.** భారతదేశంలో న్యాయసమీక్ష కిందివాటిలో దేనిపై ఆధారపడింది?

1) శాసనం రూపొందించిన కార్య విధానం (Procedure established by law)
2) శాసనానికి సంబంధించి తగిన విధానం (Due Process of law)
3) సమన్యాయపాలన
4) పూర్వ ఉదాహరణలు, సాంప్రదాయాలు

**12.** ఏ కేసులో సుప్రీంకోర్టు ఆర్టికల్ 368 కింద ప్రాథమిక హక్కులను సవరించకూడదనే సత్యాన్ని ప్రతిపాదించింది?

1) గోపాలన్ Vs మద్రాస్ రాష్ట్రం
2) కేశవానంద భారతి Vs కేరళ రాష్ట్రం
3) గోలక్‌నాథ్ Vs పంజాబ్ రాష్ట్రం
4) మేనకా గాంధీ Vs కేంద్ర ప్రభుత్వం

**13.** కిందివాటిలో న్యాయసమీక్షకు కచ్చితమైన నిర్వచనం ఏది?

1) రాజకీయ నేరస్థులను రక్షించడానికి న్యాయస్థానాలకు ఉండే అధికారం.
2) ప్రభుత్వ తప్పిదాలను సవరించడానికి న్యాయస్థానాలకు ఉండే అధికారం.
3) వివిధ రకాలైన ఆదేశాలను జారీ చేయడానికి న్యాయస్థానాలకు ఉండే అధికారం.
4) శాసనాల న్యాయబద్ధతను వ్యాఖ్యానించడానికి న్యాయస్థానాలకు ఉండే అధికారం.

**14.** ప్రకరణ 368 ప్రకారం పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను తొలగించే అధికారం లేదు. ఎందుకంటే?

1) రాజ్యాంగం మూడో భాగంలో ఉంది
2) మానవ హక్కులు కాబట్టి
3) పరివర్తన హక్కులు కాబట్టి
4) రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగం కాబట్టి

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**15.** భారత సుప్రీంకోర్టు న్యాయసమీక్ష అధికారాన్ని కలిగి ఉంటుంది. ఈ అంశాన్ని నిర్ధారించాలంటే?

1) కింది కోర్టు పనితీరును సమీక్షిస్తుంది.

2) తన సొంత నిర్ణయాలతో కేసులను పరిష్కరిస్తుంది.

3) తన తీర్పును తానే సమీక్షిస్తుంది.

4) శాసనసభ రూపొందించిన చట్టం, కార్యనిర్వహణ వర్గం జారీ చేసిన ఆర్డరు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే కొట్టివేస్తుంది

**16.** కేశవానంద భారతి కేసు తీర్పు వచ్చిన రోజు నుంచి చేసిన రాజ్యాంగ సవరణలకు రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతం వర్తిస్తుందని సుప్రీంకోర్టు వామన్‌రావు కేసులో స్పష్టం చేసింది. కేశవానంద భారతి కేసు తీర్పు వచ్చిన రోజు?

1) ఏప్రిల్ 24, 1973 2) ఏప్రిల్ 22, 1973

3) ఏప్రిల్ 23, 1973 4) ఏప్రిల్ 25, 1973

**17.** రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని వివరించే సిద్ధాంతం?

1) రాజ్యాంగ మౌలిక స్వరూపం, స్వభావాన్ని మార్చడానికి వీల్లేదు

2) రాజ్యాంగంలోని అంశాలను మార్పు చేయాలంటే పార్లమెంటుతో పాటు రాష్ట్ర శాసనసభల తీర్మానం అవసరం

3) రాజ్యాంగంలోని అంశాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సూచన మేరకు మార్పు చేయాలి.

4) పైవేవీ కాదు

**18.** ఏ కేసులో సుప్రీంకోర్టు 'రాజ్యాంగ సభ' ప్రాథమిక హక్కులను సవరణ చేస్తుందని తీర్పు ఇచ్చింది?

1) కేశవానంద భారతి కేసు 2) సజ్జన్‌సింగ్ కేసు

3) గోలక్‌నాథ్ కేసు 4) పైవన్నీ

**19.** కిందివాటిలో రాజ్యాంగ మౌలిక లక్షణం కానిది ఏది?

1) సమాఖ్య 2) లౌకికవాదం

3) న్యాయసమీక్షాధికారం 4) న్యాయస్థాన క్రియాశీలత

**20.** భారతదేశంలో న్యాయసమీక్షను ఎందులో పొందుపరిచారు?

1) ప్రభుత్వ విధాన వివరణ 2) రాజ్యాంగం

3) పార్లమెంటు నియమాలు 4) ఉన్నత న్యాయస్థాన నియమాలు

**21.** 24వ రాజ్యాంగ సవరణను ఏ కేసులో ప్రశ్నించారు?

1) కేశవానంద భారతి కేసు 2) ఎ.కె. గోపాలన్ కేసు

3) మినర్వామిల్స్ కేసు 4) శంకరీ ప్రసాద్ కేసు

**22.** సుప్రీంకోర్టు మినర్వామిల్స్ కేసులో ఏ కేసుకు సంబంధించిన అంశాలను మార్పు చేసింది?

1) ఎ.కె. గోపాలన్ కేసు 2) సజ్జన్‌సింగ్ కేసు

3) కేశవానంద భారతి కేసు 4) గోలక్‌నాథ్ కేసు

**23.** కింది నిర్వచనాలలో సరైంది గుర్తించండి.

1) మౌలిక స్వరూపం అంటే ఏమిటో రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది

2) సుప్రీంకోర్టు, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని వివరణాత్మకంగా నిర్వచించింది

3) భారత అటార్నీ జనరల్ సహాయంతో భారత లా కమిషన్ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని నిర్వచించింది.

4) సుప్రీంకోర్టుగానీ పార్లమెంటుగానీ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని నిర్వచించలేదు

www.eenadupratibha.net

**24.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారాన్ని పార్లమెంటుకు కల్పించారు?

1) 24వ　2) 42వ　3) 43వ　4) 39వ

**25.** ఆర్టికల్ 31c, 368 కి జరిపిన రాజ్యాంగ సవరణ చెల్లదని 1980 లో సుప్రీంకోర్టు ఏ కేసులో వెల్లడించింది?

1) గోలక్‌నాథ్ కేసు　2) సజ్జన్‌సింగ్ కేసు

3) మినర్వామిల్స్ కేసు　4) కేశవానంద భారతి కేసు

**26.** రాజ్యాంగంలోని 39(c) అధికరణ ఉద్దేశం?

1) వనరుల పంపిణీ

2) మహిళా సంక్షేమం

3) సంపద కొందరి వద్దే కేంద్రీకృతం కాకుండా అడ్డుకోవడం

4) బాలల సంక్షేమం

**27.** అధికరణ 13(3)(a) దేని అర్థాన్ని తెలుపుతుంది?

1) న్యాయవ్యవస్థ　2) రాజ్యాంగం　3) సంక్షేమ రాష్ట్రం　4) చట్టం

**28.** 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అన్ని/ ఏదైనా ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యం ఇవ్వడం చెల్లదని సుప్రీంకోర్టు ఏ కేసులో తెలిపింది?

1) మేనకాగాంధీ　2) మినర్వామిల్స్　3) గోలక్‌నాథ్　4) కేశవానంద భారతి

**29.** చట్టసభలు చేసే చట్టాలు, రెగ్యులేషన్స్‌ను చెల్లుబాటు చేసే అధికరణం?

1) ఆర్టికల్ 31A　2) ఆర్టికల్ 31B　3) ఆర్టికల్ 31C　4) ఆర్టికల్ 31D

**30.** ఏ సవరణ రాజ్యాంగ సవరణ చట్టం కాదని తెలియజేసింది?

1) 24　2) 23　3) 25　4) 28

**31.** గోలక్‌నాథ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ సవరణ అంటే ఇచ్చిన వివరణ?

1) లా కాదు　2) లా　3) రూలు　4) నిబంధన

**32.** రాజ్యాంగంలోని సాంఘిక, ఆర్థిక సంక్షేమాల అంశం/అధికరణ?

1) 39(a), (b)　2) 39(b), (c)　3) 39(c), (d)　4) 39(d), (e)

**33.** 31వ అధికరణం కల్పించిన ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రద్దు చేశారు?

1) 40వ సవరణ　2) 42వ సవరణ　3) 44వ సవరణ　4) 74వ సవరణ

**34.** రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లోని అంశాలు చట్టాల చెల్లుబాటును ఏ అధికరణం ప్రకారం ప్రశ్నించకూడదు?

1) 31(a)　2) 31(d)　3) 31(c)　4) 31(b)

**35.** కింద పేర్కొన్న ఏ కేసులో పార్లమెంటుకు ప్రాథమిక హక్కులను సవరించే అధికారం ఉందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది?

ఎ) గోలక్‌నాథ్ కేసు　బి) సజ్జన్ సింగ్ కేసు　సి) శంకరీ ప్రసాద్ కేసు

1) ఎ మాత్రమే　2) బి, సి మాత్రమే

3) ఎ, బి మాత్రమే　4) ఎ, బి, సి

**36.** ఏ అధికరణం ప్రకారం చట్టం ద్వారా ప్రాథమిక హక్కులను హరించకూడదు?

1) 13(2)　2) 13(7)　3) 13(5)　4) 13(4)

**37.** రాజ్యాంగానికి ముందునుంచి ఉన్న చట్టాలు రాజ్యాంగంతో విభేదిస్తే చెల్లవని తెలిపే అధికరణం?

1) 13(1) 2) 13(3) 3) 13(2) 4) 13(4)

**38.** 31(C), 39(B), 39(C) అధికరణాల కింద చేసే చట్టం 14వ అధికరణాన్ని తిరస్కరించవచ్చు. ఇది ఏ రాజ్యాంగ సవరణ కింద సాధ్యపడుతుంది?

1) 24వ 2) 42వ 3) 39వ 4) 44వ

**39.** 'Procedure established by law' నుంచి 'Due process of law' వరకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించిన వివాదం?

1) కరణ్‌సింగ్ Vs పంజాబ్

2) గోబింద్ Vs మధ్యప్రదేశ్

3) మేనకాగాంధీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా

4) ఆర్. డి. జెట్టి Vs ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అథారిటీ

**40.** కిందివాటిని కాలక్రమం ఆధారంగా గుర్తించండి.

ఎ) కేశవానంద భారతి కేసు బి) గోలక్‌నాథ్ కేసు

సి) మినర్వామిల్స్ కేసు డి) సజ్జన్‌సింగ్ కేసు

1) సి, బి, డి, ఎ 2) ఎ, డి, సి, బి 3) డి, బి, ఎ, సి 4) బి, డి, సి, ఎ

**41.** కిందివాటిని కాలక్రమం ఆధారంగా గుర్తించండి.

ఎ) చంపకం దొరైరాజన్ కేసు బి) శంకరీ ప్రసాద్ కేసు

సి) సజ్జన్ సింగ్ కేసు డి) గోలక్‌నాథ్ కేసు

1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి 3) ఎ, సి, డి, బి 4) బి, ఎ, సి, డి

**42.** 24, 25, 26 రాజ్యాంగ సవరణ చట్టాలను చేసినప్పుడు భారత ప్రధాని ఎవరు?

1) మొరార్జీదేశాయ్ 2) చరణ్‌సింగ్ 3) ఇందిరాగాంధీ 4) వి.పి.సింగ్

**43.** 24, 25, 26 వ రాజ్యాంగ సవరణ చట్టాలు చేసిన సంవత్సరం?

1) 1973 2) 1977 3) 1972 4) 1971

**44.** ప్రకరణ 368 కి లోబడి చేసిన సవరణకు ప్రకరణ 13 లోని ఏదీ వర్తించదని చెప్పే నిబంధనను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?

1) 42 వ సవరణ చట్టం 2) 44 వ సవరణ చట్టం

3) 24 వ సవరణ చట్టం 4) 25 వ సవరణ చట్టం

**జవాబులు**

1-2; 2-2; 3-3; 4-1; 5-2; 6-1; 7-3; 8-2; 9-2; 10-1; 11-1; 12-3; 13-4; 14-4; 15-4; 16-1; 17-1; 18-3; 19-4; 20-2; 21-1; 22-3; 23-4; 24-2; 25-3; 26-3; 27-4; 28-2; 29-2; 30-1; 31-1; 32-2; 33-3; 34-4; 35-2; 36-1; 37-1; 38-1; 39-3; 40-3; 41-1; 42-1; 43-4; 45-3.

**రచయిత: షేక్ పీర్ సాహెబ్**